## చీలిన ప్రపంచాల మధ్య

అర్ధాంగి కాక ముందు
ఆ అమ్మాయి
ఒకే ఒక్క ప్రపంచంలో స్వేచ్ఛా విహంగం
ఇప్పుడామె

రెండు ప్రపంచాల మధ్య లోలకం
ఈవల ఆవల
రెండడుగులు వేసి
ఇరువేపులా దాహం తీర్చే నిరంతర చైతన్య ప్రవాహం.
తన తల్లి కిపుడు
మూడు ప్రపంచాలు
రాను రాను దూరమయ్యే రక్తాణువుల కోసం
ఎన్నెన్ని ప్రపంచాల మధ్య ఊగిస లాడుతుందో?

కారణ భూతుడైన తండ్రున్నాడు
పగిలిన అద్దం ముక్క లన్నింటిలో
ప్రతి బింబాల్ని చూసుకుంటూ . .